అధ్యాయము 10

# తెగుళ్లు:

# మిడతలు మరియు చీకటి

కథ అంతిమ ఘట్టంలోకి వెళ్తుండగా ఎనిమిదవ తెగులు (మిడతలు) మరియు తొమ్మిదవ (చీకటి) తెగులు అధ్యాయము 10లో వివరించబడ్డాయి. అధ్యాయము 11 నుండి 13 వరకు పదియవ తెగులు (జ్యేష్ఠకుమారుల మరణము) అంశంగా ఉంది.

ఈ అధ్యాయములో, యెహోవాను గూర్చి తెలుసుకొనునట్లు ఇశ్రాయేలీయులకు బోధించులాగున ఆయన తెగుళ్లను పంపెదనని ఫరోకు వివరించుటకు మోషేకు దేవుడు హెచ్చరించాడు (10:1, 2). మోషే మరియు అహరోనులు ఫరో యెదుటకు వెళ్లి, ఇశ్రాయేలీయులని పోనిమ్మని చెప్పెను, మరియు ఒకవేళ ఫరో తిరస్కరించిన యెడల ఐగుప్తుపైకి మిడతలను పంపెదనని చెప్పెను. అపుడు వారు ఫరో యెదుట నుండి వెళ్లిపోయిరి (10:3-6).

అతని సేవకుల అభ్యర్ధనపై, మోషే మరియు అహరోనులు ఫరో యెదుటకు రప్పింపబడి మరియు ఇశ్రాయేలీయులు వెళ్లడానికి అనుమతించెను; కానీ ఎవరెవరు వెళ్లుదురని ఆయన అడిగెను (10:7, 8). అందుకు ఇద్దరు ఇశ్రాయేలీయుల నాయకులు, ప్రతియొక్కరు అనగా - మా కుమారులు కుమార్తెలు, మా మందలు మా పశువులు వెళ్లుదమని ప్రత్యుత్తరమిచ్చినప్పుడు, ఫరో మరలా తన మనస్సును మార్చుకొని దేవుని ప్రజలను వెళ్లనిచ్చుటకు తిరస్కరించెను (10:9-11).

తరువాత, దేవుడు అజ్ఞనుబట్టి, మోషే తన చెయ్యి చాపెను మరియు విధ్వంసకరమైన మిడుతల తెగులు ప్రారంభమయ్యెను (10:12-15). అంతకు మునుపు అట్టి మిడతలు ఎప్పుడును ఉండలేదు! ఫరో వెంటనే మోషే మరియు అహరోనులను పిలచెను. అతని పాపమును ఒప్పుకొని మరియు ఆ తెగులును తొలగించుమని వేడుకొనెను (10:16, 17). మోషే ప్రార్థించగా, మిడతలు లేకపోయెను; కానీ ఫరో హృదయం కఠినమాయెను, మరియు ఇశ్రాయేలీయులను వెళ్లనియ్యలేదు (10:18-20).

స్పష్టంగా ఐగుప్తీయులను హెచ్చరించకుండానే, దేవుడు తొమ్మిదవ తెగులును అనగా దేశమందంతట చీకటిని పంపెను. చిక్కని చీకటి ఐగుప్తులో మూడు దినములు ఉండెను, కానీ ఇశ్రాయేలీయులపై అది ఎటువంటి ప్రభావం చూపలేదు (10:21-23).

మీరు వెళ్లవచ్చుగాని మీ మందలు మీ పశువులు మాత్రం ఇక్కడ ఉండాలని ఫరో మోషేతో చెప్పెను (10:24). వారందరితో పాటుగా మందలు, పశువులు కూడా వెళ్లాలని మోషే పట్టుబట్టాడు (10:25, 26). మరలా ఫరో హృదయం కఠినమాయెను, మరియు బలమైన పదాలతో ఆయన మోషేను వెనక్కిలాగెను, దానికి మోషే దయతో సమాధానమిచ్చెను (10:27-29).

## మిడతలు (10:1-20)

### మిడతలను గూర్చి హెచ్చరిక (10:1-6)

**[1]కాగా యెహోవా మోషేతో - ఫరోయొద్దకు వెళ్లుము. నేనే యెహోవానని మీరు తెలిసికొనునట్లును, నేను చేయు సూచకక్రియలను ఐగుప్తీయుల యెదుట కనుపరచుటకును, నేను వారియెడల జరిగించిన వాటిని వారి యెదుట కలుగజేసిన సూచకక్రియలను [2]నీవు నీ కుమారునికి నీ కుమారుని కుమారునికి ప్రచురము చేయునట్లును, నేను అతని హృదయమును అతని సేవకుల హృదయములను కఠినపరచితినవెను. [3]కాబట్టి మోషే అహరోనులు ఫరో యొద్దకు వెళ్లి, అతనిని చూచి యీలాగు చెప్పిరి - హెబ్రీయుల దేవుడగు యెహోవా సెలవిచ్చినదేమనగా - నీవు ఎన్నాళ్లవరకు నాకు లొంగనొల్లక యుందువు? నన్ను సేవించుటకు నా జనులను పోనిమ్ము. [4]నీవు నా జనులను పోనియ్యనొల్లనియెడల ఇదిగో రేపు నేను మిడతలను నీ ప్రాంతములలోనికి రప్పించెదను. [5]ఎవడును నేలను చూడలేనంతగా అవి దాని కప్పును, తప్పించుకొనిన శేషమును, అనగా వడగండ్లదెబ్బను తప్పించుకొని మిగిలిన దానిని అవి తినివేయును, పొలములో మొలచిన ప్రతి చెట్టును తినును. [6]మరియు అవి నీ యిండ్లలోను నీ సేవకులందరి యిండ్లలోను ఐగుప్తీయులందరి యిండ్లలోను నిండిపోవును. నీ పితరులుగాని నీ పితామహులుగాని యీ దేశములో నుండిన నాటనుండి నేటివరకు అట్టి వాటిని చూడలేదని చెప్పి ఫరో యెదుటనుండి బయలు వెళ్లెను.**

**వచనము 1.** ఎనిమిదవ తెగులు **ఫరోతో** మాట్లాడుమని **మోషేకు దేవుడు** ఇచ్చిన సూచన ద్వారా ఆరంభమైంది. మరొక తెగులు ద్వారా మోషే ఫరోను బెదిరించాలి అని వాక్యభాగంలో ప్రత్యేకంగా చెప్పబడలేదు. వాస్తవంగా, మోషే చేసింది మాత్రం అదే (10:4-6) కాబట్టి దేవుడు అతనికి ఆ హెచ్చరికలు ఇచ్చాడని అనుకొనవచ్చు.

[ఫరో] **హృదయమును**, అదే విధంగా తన సన్నిహిత సలహాదారులైన **అతని సేవకుల హృదయములను** ఆయనే కఠినపరచాడని దేవుడు సూచించాడు. దేవునికి విధేయత చూపుటకు కేవలం ఫరో మాత్రమే తిరస్కరించలేదని; అతని సలహాదారులు కూడా అతని దోషమును పంచుకొన్నారని 9:34తో పాటు ఈ వాక్యభాగం కూడా సూచిస్తుంది. మునుపటి వలె, దేవుడు ఫరో హృదయమును కఠినపరచుట తిరుగుబాటు మార్గములను మునుపటి వలె రాజు ప్రదర్శించుటకు ఆయనను

అనుమతించుట మరియు ప్రోత్సహించుటగా అర్థం చేసుకోవాలి.

**వచనము 2.** ఆయన ప్రణాళికను గూర్చి మోషేకు దేవుడు చెప్పాడు. ఫరో హృదయమును కఠినపరచుట ద్వారా మరియు సూచకక్రియలు జరిగించుట ద్వారా, దేవుడు రెండు ఫలితాలను పొందుకుంటాడు. మొదట, దేవుని కార్యాలు ఇశ్రాయేలీయులకు కొంత గుర్తుగా ఇస్తుంది - అది భవిష్య తరాలకు తెలియజేసే ఒక విమోచన కథ **(నీ కుమారునికి, మరియు నీ . . . కుమారుని కుమారునికి).** ఎన్నుకొనబడిన తన ప్రజలకు దేవుడు ఏమి చేసాడో ఇశ్రాయేలీయులు జ్ఞాపకముంచుకోవడం ప్రాముఖ్యం తద్వారా వారు కృతజ్ఞతగా ఉండి నిబంధనను విడిచిపెట్టరు (12:26, 27; 13:8; ద్వితీ. 4:9; 6:7; కీర్త. 77:11-20; 78:4-6; 43:53; 105:26-38; 106:7-12; 135:8, 9; 136:10-15). దేవుడు **ఐగుప్తీయులను ఏ విధంగా పరిహాసం చేసాడో** మరియు [ఆయన] **సూచనలను ఎలా వారి మధ్య జరిగించాడో**నను దృష్టిలో రక్షణ కథ చెప్పబడాలి. బహుశా ఇక్కడ అర్థం ఏంటంటే ఆయన సూచక క్రియలు జరిగించుట ద్వారా దేవుడు ఎలా ఐగుప్తీయులను వెక్కిరించాడో, పది తెగుళ్ల ద్వారా ఐగుప్తీయులు వారి రాజు మరియు వారి అధికారం వెక్కిరించబడింది.

రెండవదిగా, దేవుని సూచనలు (ఆయనే) **యెహోవానని** ఇశ్రాయేలీయులు **తెలుసుకొనునట్లు** వారికి సహాయపడతాయి. స్పష్టంగా, దేవుని నామము ఇశ్రాయేలీయులకు తెలుసు మరియు ఈ సూచక క్రియలను జరిగించువాడు యెహోవాయే అని వారెరుగుదురు. దేవుడు "యెహోవా" అని "తెలుసుకొనుట" అంటే ఆయన నామము తెలుసుకొనుటకు మించినది. వారు మునుపు తెలుసుకొన్న దానికంటే మించి ఆయన ప్రవర్తనను, ఆయన వ్యక్తిత్వంను, మరెక్కువగా తెలుసుకోవడమని దీని అర్థం. అందుచేత, ఈ వాక్యభాగం, 6:3లో యెహోవా అను నా నామమున నేను పితరులకు (అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబు) తెలియబడలేదు అని చెప్పబడిన ఈ వాక్యభాగంపై కొంత కాంతిని విసురుతుంది. బహుశా, అధ్యాయము 6లో నున్న వాక్యభాగం యొక్క అర్థమేంటంటే, వారికి ఆయన నామము తెలిసినప్పటికీ, బానిసత్వంలో నుండి వారిని విడిపించిన తరువాత ఉన్నటువంటి సన్నిహిత సంబంధం ఇప్పుడు లేదు.

**వచనము 3.** మరల, **మోషే మరియు అహరోనులు ఫరో** యెదుట నిలబడిరి, మరియు అరణ్యములోకి వెళ్లి **యెహోవాను** ఆరాధించుటకు ఫరో **ప్రజలను** వెళ్లనియ్యకపోతే ఐగుప్తుయందంతట తెగులు వస్తుందని వారిని బెదిరించారు. వారు ముందు చెప్పినట్లుగానే ఫరో తిరస్కరణ విధేయతకు వ్యతిరేకమైన అహంకారం అని సూచించారు. ఆయన లొంగనొల్లలేదు మరియు ఆయన దేవుని ఆజ్ఞలకు విధేయత చూపలేదు. దేవుని యెదుట విధేయత కలిగియుండడం ఆయన చిత్తానికి ఒప్పుకోవడమే.

**వచనము 4.** దేవుని సేవకులు బెదిరించిన తెగులు అన్ని తెగుళ్లలోకెల్లా అధ్వాన్నమైనది. **మిడతలు** వారి నేపథ్యంలో కరువును తెచ్చాయి, ఎందుకంటే మిడతలు ప్రతి మొక్కను తినివేసాయి. ఆహారము లేనందువలన ప్రజలు మరియు పశువులు మందలు నశించిపోతాయి. మోషేను మరియు అహరోనును ఈ తెగులు

నుండి విడిపించుమని చెప్పినప్పుడు "నీ మీదనుండి ఈ చావును మాత్రం తొలగించుము" అని చెప్పాడనడంలో ఆశ్చర్యం లేదు (10:17). మిడతల తెగులు అంటే చావు - వెంటనే కాకపోయినా తుదకు.

రాబోయే తెగులు వివరంగా వివరించబడింది. మొదట, అది ఎప్పుడు జరుగుతుందో మోషే చెప్పాడు: **రేపు.** ఈ సమయం అన్ని తెగుళ్లలోను చెప్పబడింది, అది ఫరో వలనగాని, దేవుని వలనగాని, లేదా మోషే వలనగాని కావచ్చు (8:10, 23, 29; 9:5, 18).

**వచనము 5.** తరువాత ఎన్ని మిడతలు ఉంటాయో మోషే సూచించాడు: **అవి నేలను చూడలేనంతగా కప్పబడతాయి.** "కప్పు" (עַיִן, *'ayin*) అను పదమును అక్షరార్థంగా "కన్ను" అని మనం అనువదించవచ్చు. "భూమి యొక్క కన్ను" అను మాట ఒక అసహజమైన వ్యక్తీకరణం మరియు ఇది కొన్నిసార్లు మాత్రమే లేఖనములో కనిపిస్తుంది (10:15; సంఖ్యా. 22:5, 11). అది "భూమిపై కనిపించు *కప్పును*" సూచిస్తుంది.[1]

ఐగుప్తీయుల జీవితమును మిడతలు ఏ విధంగా నాశనం చేస్తాయో మోషే వివరించాడు: **వడగండ్ల దెబ్బను** తప్పించుకొని **మిగిలిన** మొక్కలను **తినివేయును. మునుపటి వడగండ్లదెబ్బను తప్పించుకొన్న మొక్కలు మరియు చెట్ల నాశనమునకు సంబంధించి వాడబడిన** "అన్నిటిని" మరియు "ప్రతిదానిని" అను పద వివరణ అతిశయోక్తిగా అనువదించబడాలి (9:25). కొన్ని మొక్కలు అనగా గోధుమలు మెరపమొలకలు చెడగొట్టబడలేదని వాక్యభాగంలో తెలియజేయబడింది (9:31, 32).

**వచనము 6.** ఇశ్రాయేలీయులను బాధపెట్టేవారిలో ఎవ్వరు కూడా తెగులు నుండి తప్పించబడరు: మిడతలు ప్రతి స్థలములో అనగా ఫరో **యిండ్లలోను**, అతని **సేవకులయిండ్లలోను**, **మరియు** ఐగుప్తీయులందరి **యిండ్లలోను** పెద్ద సంఖ్యలో గుమ్మిగూడతాయి.

చివరగా, తెగులు యొక్క పరిమాణమును మోషే చెప్పాడు: ఐగుప్తుదేశమందు నాటనుండి నేటివరకు కలుగని విధంగా మిడతల తెగులు ఉంటుంది (9:18, 24 చూడండి). పితరులు మరియు నీ పితామహులు అనేది - వచనము 2లో "నీ కుమారుడు" మరియు "నీ మనుమడు" అనుదానికి సమాంతరంగా ఉంది. వచనము 2లో ఇశ్రాయేలీయుల సమూహము గూర్చి మరియు వచనము 6లో ఐగుప్తీయుల సమూహమును గూర్చి చెప్పబడింది. విభాగానికి ఈ పదాలు ఒక ముగింపుగా పనిచేస్తాయి (10:1-6).

వాక్యభాగంలో ఇప్పటి వరకు "మోషే మరియు అహరోను" అని చెప్పబడింది (10:3), ఇప్పుడు అది **ఆయన** అనగా మోషే అను పదమునకు మారింది. మోషే తెగులు గురించి ప్రకటించిన పిమ్మట, ఆయన సమాధానం కొరకు వేచియుండకుండ వెళ్లిపోయెను.

### ఫరో మోషేను సంప్రదించుట (10:7-11)

**7అప్పుడు ఫరో సేవకులు అతనిని చూచి - ఎన్నాళ్లవరకు వీడు మనకు ఉరిగా**
**నుండును? తమ దేవుడైన యెహోవాను సేవించుటకు ఈ మనుష్యులను పోనిమ్ము,**
**ఐగుప్తు దేశము నశించినదని నీకింకనూ తెలియదా అనిరి. 8మోషే అహరోనులు ఫరో**
**యొద్దకు రప్పింపబడగా అతడు - మీరు వెళ్లి మీ దేవుడైన యెహోవాను సేవించుడి;**
**అందుకు ఎవరెవరువెళ్లుదురని వారినడిగెను. 9అందుకు మోషే - మేము యెహోవాకు**
**పండుగ ఆచరింపవలెను గనుక మా కుమారులను మా కుమార్తెలను మా మందలను**
**మా పశువులను వెంటబెట్టుకొని మా పిన్నపెద్దలతో కూడా వెళ్లుదుమనెను.**
**10అందుకతడు - యెహోవా మీకు తోడైయుండునా? నేను మిమ్మును మీ పిల్లలను**
**పోనిచ్చెదనా? ఇదిగో మీరు దురాలోచన గలవారు. 11పురుషులైన మీరు మాత్రము వెళ్లి**
**యెహోవాను సేవించుడి; మీరు కోరినది అదే గదా అని వారితో అనగా ఫరో**
**సముఖమునుండి వారు వెళ్లగొట్టబడిరి.**

**వచనము 7. ఫరో సేవకుల** (సలహాదారుల) **హృదయములో** మోషే నిష్క్రమణ భయమును పుట్టించింది. వెంటనే వారు **ఎన్నాళ్ల వరకు వీడు మనకు ఉరిగా నుండును? అని అడిగెను.** "ఎన్నాళ్లు . . . ?" అను ప్రశ్న మోషే వచనము 3లో అడిగిన ప్రశ్నను ప్రతిధ్వనిస్తుంది. "ఉరి" (מוֹקֵשׁ, *moqesh*) అనేది పక్షులను లేదా జంతువులను ఉచ్చువేసే వల (ఆమోసు 3:5; యోబు 40:24). మోషేను గూర్చి ఫరో మనుష్యులు ఐగుప్తుకు ఉచ్చువేసి మరియు దానిని నాశనమునకు నడిపిస్తున్నాడు అనుకొన్నారు. ఆయన వారిగి "ఉరిగా" ఉన్నాడు అంటే వారికి ఆయన ప్రమాదంగా ఉన్నాడని అర్థం. ఒక అనువాదం చెప్తుంది, "ఎన్నాళ్లు వీడు మనకు కీడుగా ఉంటాడు?" (NAB), మరియు మరొక అనువాదం చెప్తుంది, "ఎన్నాళ్లు మనం వీడి వంచనలో ఉంటాము?" (NJB).

**ఐగుప్తు దేశము నశించినదన్న** సేవకుల ప్రకటన స్పష్టంగా అతిశయోక్తి లేదా ఒకవేళ మోషే తెగుళ్లను కొనసాగిస్తే ఆ దేశముకు ఎమవుతుందోనన్న ఊహ: "ఐగుప్తు దేశము పూర్తిగా నశిస్తుంది." ఐగుప్తు నాశన విషయంలో మోషే విజయమును ఒప్పుకొనుట, మోషే ద్వారా దేవుడు చేసిన "సూచనల" యొక్క తీవ్రత మరియు వాస్తవమునకు కప్పముగా ఉంది. అప్పుడు **మనుష్యులను పోనిమ్ము** అని సేవకులు ఫరోను కోరారు. "మనుష్యులు" అను పదము బహువచన రూపమైన హెబ్రీ పదము אִישׁ (*'ish*) నుండి అనువదించబడింది, ఇది "ప్రజలు" (NIV) అని కూడా అనువదించవచ్చు.

**వచనములు 8, 9. ఫరో** అతని సేవకుల మాటలు విని మరియు **మోషేను అహరోనును** పిలిపించారు. ఇశ్రాయేలీయులను దేశము విడచి వెళ్లుటకు ఆయన అనుమతించెను కానీ **ఎవరెవరు వెళ్తారు** అని అడిగెను. ఆయన ప్రశ్న యేమని తెలియజేస్తుందంటే ప్రతి యొక్కరిని వెళ్లనిచ్చుటకు ఆయన అంగీకరించలేదు. అందరము వెళ్లుదమని మోషే మరియు అహరోను సమాధానమిచ్చారు: **మా కుమారులను మా కుమార్తెలను మా మందలను మా పశువులను వెంటబెట్టుకొని మా పిన్నపెద్దలతో కూడా వెళ్లుదమనెను.** వయస్సుతో మరియు లింగముతో సంబంధం

లేకుండా ఇశ్రాయేలీయులందరు వెళ్లాలి, మరియు వారి జంతువులు కూడా వెళ్లాలి.

**వచనము 10. యెహోవా మీకు తోడైయుండునా? నేను మిమ్మును మీ పిల్లలను పోనిచ్చెదనా?** అని ఫరో మోషేకు మరియు అహరోనుకు చెప్పెను. అతని స్వరం వ్యంగ్యం అయ్యుంటుంది. బహుశా ఆయన ఇలా చెప్పియుంటాడు, "నేను మిమ్మునందరిని వెళ్లనియ్యను! ఒకవేళ మీ విన్నపం జరిగినా, అది మీ దేవుడే చెయ్యాలి. ఇంకెవరు కూడా మీకు సహాయం చేయరు." ఫరో జిత్తులమారి పదజాలమును ఉపయోగించాడు అని John I. Durham చెప్పాడు. "యెహోవా" అను పేరు "ఉండును (be)" అని అనువదించబడిన పదముతో సంబంధము కలిగియున్నది కాబట్టి (3:14, 15పైన వ్యాఖ్యలను చూడండి), ఫరో ఈ విధంగా చెప్పినట్లు ఆయన చూపిస్తున్నాడు, "నేను అట్టి విన్నపమును అంగీకరించినప్పుడు యెహోవా నిశ్చయముగా మీతో ఉంటాడు!"[2]

ఫరో తిరస్కారమునకు కారణం స్పష్టంగా ఉంది. మోషే విన్నపం ద్వారానే ఆయనకు అనుమానం కలిగింది. ప్రతిఒక్కరుతో సహా, వారి సంపదను కూడా తీసుకువెళ్లుటకు కోరిన అనుమతి వారు మూడు రోజులు ప్రయాణం చేసి పండుగ ఆచరించు దానికంటే కూడా ఎక్కువ చేస్తునట్లు సూచిస్తుంది (5:1, 3; 8:27). శాశ్వతంగా వారు ఐగుప్తును విడచిపెట్టుటకు ప్రయత్నిస్తున్నారు. వారు **దురాలోచన**[3] (చెడ్డ కారణాలు) కలిగియున్నారని ఫరో అనుకొన్నాడు మరియు అది జరగడానికి ఆయన ఒప్పుకోడు.

**వచనము 11.** ఫరో అతని యొక్క తదుపరి రాజీని తెలియజేసాడు. అతని మునుపటి రాజీ, రెండు భాగాలుగా విభజింపబడింది, అది 8:25-29లో కనిపిస్తుంది: ఇశ్రాయేలీయులు "ఆ దేశములోనే" బలియర్పించాలి మరియు అప్పుడు వారు వెళ్లవచ్చు కానీ "చాలా దూరం వెళ్లకూడాదు." ఇప్పుడు మాత్రం **పురుషులైన** (הַגְּבָרִים, *hagg^e barim*) మీరు మాత్రము వెళ్ల వచ్చు, కానీ స్త్రీలు మరియు బిడ్డలు వెళ్లకూడాదు అని ఫరో చెప్పాడు. సహేతుకమైన ప్రతిపాదన చేసాడని అక్కడున్న ఆయన మరియు ఇతరులు అనుకొన్నారు, ఎందుకంటే మతపరమైన ఆరాధనలో సహజంగా పురుషులు మాత్రమే ఉంటారు (23:17; 34:23; ద్వితీ. 16:16). తదుపరి, స్త్రీలను మరియు బిడ్డలను ఉంచుకొనుట వలన, పురుషులు తిరిగివస్తారని ఫరో నిశ్చయించుకొన్నాడు. ఫరో మాటలను మోషే మరియు అహరోను తిరస్కరించి, వారు **ఫరో సముఖము నుండి** వెళ్లలేదు **గాని వెళ్లగొట్టబడిరి.**

## మిడతలు నేలంతయు కప్పెను (10:12-20)

**[12]అప్పుడు యెహోవా మోషేతో - మిడతలు వచ్చునట్లు ఐగుప్తు దేశముమీదికి నీ చెయ్యి చాపుము; అవి ఐగుప్తు దేశముమీదికి వచ్చి యీ దేశపు పైరులన్నిటిని, అనగా వడగండ్లు పాడుచేయని వాటన్నిటిని తినివేయునని చెప్పెను. [13]మోషే ఐగుప్తు దేశముమీద తన కఱ్ఱను చాపగా యెహోవా ఆ పగలంతయు ఆ రాత్రి అంతయు ఆ దేశముమీద తూర్పుగాలిని విసరజేసెను; ఉదయమందు ఆ తూర్పుగాలికి మిడతలు వచ్చెను. [14]ఆ మిడతలు ఐగుప్తు దేశమంతటిమీదికి వచ్చి ఐగుప్తు సమస్త ప్రాంతములలో నిలిచెను. అవి మిక్కిలి బాధకరమైనవి, అంతకు మునుపు అట్టి మిడతలు ఎప్పుడును**

**ఉండలేదు. తరువాత అట్టివి ఉండబోవు. అవి నేలంతయు కప్పెను. [15]ఆ దేశమున చీకటి కమ్మెను, ఆ దేశపు కూరగాయలన్నిటిని ఆ వడగండ్లు పాడుచేయని వృక్షఫలములన్నిటిని అవి తినివేసెను. ఐగుప్తు దేశమందంతటను చెట్లేగాని పొలముల కూరయే గాని పచ్చనిదేదియు మిగిలియుండలేదు. [16]కాబట్టి ఫరో మోషే అహరోనులను త్వరగా పిలిపించి - నేను మీ దేవుడైన యెహోవా యెడలను మీ యెడలను పాపముచేసితిని. [17]మీరు దయచేసి, యీసారి మాత్రమే నా పాపము క్షమించి, నా మీదనుండి యీ చావు మాత్రము తొలగించుమని మీ దేవుడైన యెహోవాను వేడుకొనుడనగా [18]అతడు ఫరో యొద్దనుండి బయలువెళ్లి యెహోవాను వేడుకొనెను. [19]అప్పుడు యెహోవా గాలిని త్రిప్పి మహాబలమైన పడమటిగాలిని విసరజేయగా అది ఆ మిడతలను కొంచుపోయి ఎర్రసముద్రములో పడవేసెను. ఐగుప్తు సమస్త ప్రాంతములలో ఒక్క మిడతయైనను నిలువలేదు. [20]అయినను యెహోవా ఫరో హృదయమును కఠినపరచెను; అతడు ఇశ్రాయేలీయులను పోనియ్యడాయెను.**

**వచనములు 12, 13.** సముఖమును మోషే మరియు అహరోను ఫరో సముఖమునుండి వెడలిపోయిన తరువాత, దేవుడు **మోషే చేయి చాపమని** అజ్ఞాపించాడు. తెగులు ఆయన ద్వారా దేవుని నుండి వచ్చిందనడానికి ఈ సంజ్ఞ స్పష్టమైనది (7:20; 9:22, 23; 10:21, 22 చూడండి). మోషే విశ్వాసం ద్వారా విధేయత చూపినప్పుడు, మిడతల తెగులు ప్రారంభమైయ్యింది.

ఈ విషయంలో ఆయన ప్రణాళికను నెరవేర్చడానికి, దేవుడు సహజ దృగ్విషయమును ఉపయోగించాడు: **మిడతల** తెగులు మరియు **తూర్పుగాలి**. J. Philip Hyatt చెప్పినట్లుగా, "అనుకూల పరిస్థితులలో సీనాయి మరియు అరేబియా ఎడారులలో మిడతలు పుట్టినప్పుడు తూర్పుగాలి ద్వారా అవి ఎడారి నుండి బయటకు తేబడతాయి."[4] అయితే, ఇది దేవుని పని - దివ్యమైన సంఘటన, అద్భుతం - అని క్రింది కారణాల ద్వారా తెలియజేయబడుతుంది: (1) అది ముందుగా చెప్పబడింది (10:4-6); (2) **మోషే తన కఱ్ఱను చాపినప్పుడు** అది ఆజ్ఞ వలన కలిగింది; మరియు (3) ఐగుప్తు చరిత్రలో అది అద్వాన్నమైన మిడతల తెగులు (10:14). ఇతర తెగులు కంటే ఈ తెగులులు తీవ్రమైనదిగా ఐగుప్తీయులు పరిగణించారని ఫరో స్పందన రుజువు చేసింది (10:16).

**వచనము 14.** తెగులు యొక్క వివరణ మిడతల సంఖ్యను ఒత్తి చెప్పింది: **ఆ మిడతలు ఐగుప్తు దేశమంతటిమీదికి వచ్చి ఐగుప్తు సమస్త ప్రాంతములలో నిలిచెను. అవి నేలంతయు కప్పెను**; ఐగుప్తీయులు అంతకు మునుపు ఎప్పుడును చూడలేదు (9:18, 24; 10:6 చూడండి) లేదా అట్టివి మరలా **చూడబోరని** తరువాత వాఖ్యభాగంలో చెప్పబడింది.

**వచనము 15.** ముందుగ చెప్పిన విధంగా (10:5), మిడతలు **అవి నేలంతయు కప్పెను. ఆ దేశమున చీకటి కమ్మెనను** సత్యము యేమని తెలియజేస్తుందంటే మిడతల గుంపు ఆకాశములో ఎగురుతున్నప్పుడు వాటి ఛాయ దేశముపై పడినంతగా ఉందని తెలియజేస్తుంది. ఈ చీకటి ఐగుప్తీయుల ద్వారా ఆరాధింపబడే వివిధ సూర్య దేవుళ్ల

బలహీనమును బహిర్గతం చేస్తుంది, మరిముఖ్యంగా వారి యొక్క ప్రధాన దేవతయైన Re (లేదా Ra) యొక్క బలహీనతను బహిర్గతం చేస్తుంది.

చివరి దృష్టి మిడతల ప్రభావముపై ఉంది: **ఆ దేశపు కూరగాయలన్నిటిని ఆ వడగండ్లు పాడుచేయని** వాటన్నిటిని **అవి తినివేసెను** (10:5పై వ్యాకరణం చూడండి). మిడతల సైన్యం ద్వారా కలిగే ఆ గొప్ప నాశనమును గూర్చి యోవేలు పుస్తకంలో తెలియజేయబడింది. "వాటి రూపం గుఱ్ఱముల రూపమువంటిది," అవి "రథముల" ధ్వని చేయును, "మరియు వాటి పళ్లు సింహపు కోరలవంటివి" అని ప్రవక్త వివరించాడు. ద్రాక్షాచెట్లను పాడుచేసి మరియు చెట్ల బెరడు ఒలిచి వాటిని పారవేయునంత నాశనకరమైనవి. అవి ఒక ఉద్యాన వనమును "అరణ్యముగా" మారుస్తుంది (యోవేలు 1:4-12; 2:1-11). వడగండ్లవాన సంఘటనవలె, మిడతల తెగులు ద్వారా కలిగిన నాశనం, పంటలకు జీవమునిచ్చి వాటిని రక్షించిన ఐగుప్తీ దేవతల ఒడిదుడుకును ప్రదర్శిస్తుంది.

**వచనము 16.** ఈ తెగులు ద్వారా మార్పుచెంది, **ఫరో మోషే అహరోనులను త్వరగా పిలిపించెను.** మరల, వడగండ్లవాన సంఘటనలో చేసిన విధంగానే (9:27), ఫరో పాపమును ఒప్పుకొనెను. ఈ సారి మాత్రం అతనిపైనే దృష్టి పెట్టుకొని, అతని ప్రజలను గూర్చి విడిచిపెట్టాడు. **నేను మీ దేవుడైన యెహోవా యెడల పాపము చేసితినని ఆయన చెప్పాడు**; కానీ దేవుడును *ఆయన* దేవునిగా ఒప్పుకోలేదు. స్పష్టంగా, అతనిని ఆజ్ఞాపించుటకు దేవునికి హక్కు ఉంది మరియు ఆయనకు విధేయత చూపడం ఆయన బాధ్యతని ఆయన గ్రహించాడు.

**నేను మీ యెడలను** కూడా పాపము చేసానని చెప్పాడు. బహుశా ఆయన మనస్సులో మోషేను మరియు అహరోనును బాధపెట్టానను ఆలోచన ఉంది. ఉదాహరణకు, వారి చివరి సమావేశంలో, ఆయన సముఖమును నుండి వారిని వెళ్లగొట్టెను (10:11). మరెక్కువగా, ఆయన ఇశ్రాయేలీయులకు విరుద్ధంగా చేసిన పాపమును గూర్చి మాట్లాడుతున్నాడు. ఆయన కనీసం తాత్కాలికంగా దేవుని సార్వభౌమత్వమును ఒప్పుకొన్నాడు కాబట్టి దేవుని ప్రజలను బాధపెట్టానని ఒప్పుకొన్నాడు. దేవుని ప్రజలను అవమానపరిస్తే దేవునిని అవమానపరచినట్లె అవుతుంది.

ఫరో ఒప్పుకోలు అతని యొక్క పశ్చాత్తాపమును సూచిస్తుందా? ఒకవేళ సూచిస్తే, అది కొంతకాలమే (10:20 చూడండి). "లోకసంబంధమైన దుఃఖము మరణమును కలుగజేస్తుందని" అపొస్తలుడైన పౌలు చెప్పిన మాటకు బహుశా, ఫరో మంచి ఉదాహరణగా ఉన్నాడు. పాపి పట్టుకొనబడి మరియు శిక్షించబడ్డాడు అను సత్యము ద్వారా కలుగుతుంది. అది ఆత్మీయ బహుమతిని ఇవ్వదు, విరుద్ధంగా "దైవచిత్తానుసారమైన దుఃఖము," మారుమనస్సును (జీవితంలో మార్పును) మరియు రక్షణను కలుగజేస్తుంది (2 కొరింథీ. 7:9, 10).

**వచనము 17.** అతని పాపమును ఒప్పుకున్న పిమ్మట, **మీరు నా పాపము క్షమించి**, మరియు **నా మీదనుండి యీ చావు మాత్రము తొలగించుమని** మీ **దేవుడను** వేడుకొనుమని ఫరో అడిగెను. ఒకవేళ మిడతలు దేశమును నాశనము చేయుట

కొనసాగిస్తే, ఆ నేపథ్యంలో కరువును మరియు మరణమును తెస్తాయి. నిజానికి, వాటి ధ్వని, వాటి దృష్టి, మరియు మిడతల వాసన ఐగుప్తీయుల మనస్సులో మరణ చిత్రమును (ఛాయను) సృష్టించాయి.

**వచనములు 18, 19.** మరలా వాక్య భాగము "మోషే మరియు అహరోనుల" నుండి దృష్టిని మళ్లించి (10:16) కేవలం మోషేపై ఉంచెను: **అతడు ఫరో యొద్దనుండి బయలువెళ్లి యెహోవాను వేడుకొనెను.** ఫరో విన్నపమును మోషే అంగీకరించెను. ఆయన యెహోవాకు ప్రార్థించెను ఫలితంగా ఐగుప్తుకు విరుద్ధంగా వాటిని (మిడతలను) తెప్పించుటకు ఏ మార్గం ఉపయోగించెనో అదే మార్గం ద్వారా - **మహాబలమైన . . . పడమటిగాలి** ద్వారా వాటిని తీసివేసెను. ఈసారి, గాలి పడమటి నుండి వచ్చి మరియు వారు నశించిన ప్రదేశమైన **ఎర్ర సముద్రములో మిడతలను కొంచుపోయి పడవేసెను.**

**వచనము 20.** ఫరో తాను ఎంత త్వరగా తన మతమును స్థాపించాడో అంత త్వరగా దానిని కోల్పోయాడు. తెగులు రావడం ఆయన చూచినప్పుడు, ఆయన తన హృదయమును కఠినపరచుకొని (లేదా **దేవుడు ఫరో హృదయమును కఠినపరచెను**) మరియు మరలా ఆయన మోషే విన్నపమును తిరస్కరించెను.

## చీకటి (10:21-29)

**21అందుకు యెహోవా మోషేతో - ఆకాశమువైపు నీ చెయ్యి చాపుము. ఐగుప్తుదేశముమీద చీకటి చేతికి తెలియనంత చిక్కని చీకటి కమ్మునని యనెను. 22మోషే ఆకాశమువైపు తన చెయ్యి యెత్తినప్పుడు ఐగుప్తుదేశమంతయు మూడు దినములు గాఢాంధకారమాయెను. 23మూడు దినములు ఒకనినొకడు కనుగొనలేదు, ఎవడును తానున్న చోటనుండి లేవలేక పోయెను. అయినను ఇశ్రాయేలీయులకందరికి వారి నివాసములలో వెలుగుండెను. 24ఫరో మోషేను పిలిపించి - మీరు వెళ్లి యెహోవాను సేవించుడి. మీ మందలు మీ పశువులు మాత్రమే ఇక్కడ ఉండవలెను, మీ బిడ్డలు మీతో వెళ్లవచ్చుననగా 25మోషే - మేము మా దేవుడైన యెహోవాకు అర్పింపవలసిన బలుల నిమిత్తము హోమార్పణల నిమిత్తము నీవు మాకు పశువులనియ్యవలెను. 26మా పశువులును మాతోకూడా రావలెను ఒక డెక్కయైనను విడువబడదు, మా దేవుడైన యెహోవాను సేవించుటకు వాటిలోనుండి తీసుకొనవలెను. మేము దేనితో యెహోవాను సేవింపవలెనో అక్కడ చేరకమునుపు మాకు తెలియదనెను. 27అయితే యెహోవా ఫరో హృదయమును కఠినపరచగా అతడు వారిని పోనియ్యనొల్లక యుండెను. 28గనుక ఫరో - నా యెదుటనుండి పొమ్ము భద్రము సుమీ; నా ముఖము ఇకను చూడవద్దు, నీవు నా ముఖమును చూచు దినమున మరణమవుదువని అతనితో చెప్పెను. 29అందుకు మోషే - నీవన్నది సరి, నేనికను నీ ముఖము చూడననెను.**

**వచనములు 21-23.** ఇసుక తుఫాను ద్వారా తొమ్మిదవ తెగులైన చీకటి వచ్చిందని అనేకమంది వ్యాఖ్యానకర్తల అభిప్రాయం. అది **చేతికి తెలియునంత చీకటి** అను సత్యం ఈ ఆలోచనకు విలువను ఇస్తుంది, మరియు చీకటి యొక్క ప్రభావం కూడా

అలానే ఉంది: **మూడు దినములు ఎవడును తానున్న చోటు నుండి లేవలేకపోయెను.** సూర్యకాంతి లేకపోవడం వలన వచ్చే చీకటి ప్రజలను వారి ఇండ్లలో ఉంచదు, కానీ ఇసుక తుఫాను చేయగలదు. ఇసుక తుఫాను లేదా దుమ్ము తీవ్రంగా ఉంటుంది అది చీకటిని తెస్తుంది మరియు ప్రజలను చూడకుండా చేస్తుంది.[5]

"ఒకవేళ చీకటి ఇసుక తుఫాను అయితే, అది దేవుని కార్యం, అద్భుతం అని ఎలా గ్రహించబడుతుంది?" అని కొంతమంది అభ్యంతరపరచ వచ్చు. అది మూడు కారణముల ద్వారా దేవుని కార్యంగా ఎంచబడింది: (1) తుఫాను *సమయం* (**మోషే అతని చెయ్యి చాపినప్పుడు** అది జరిగింది); (2) దాని *తీవ్రత* (అది "స్పర్శచేత తెలుసుకొనవచ్చు," **మూడు దినముల వరకు** ఉన్న **చిక్కని చీకటి**); మరియు (3) దాని యొక్క *ఎంపిక* (అది **ఇశ్రాయేలీయులపై** ప్రభావం చూపలేదు). చీకటికి ఇతర వివరాలు కూడా బహుశా ఉన్నాయి: "అది వాతావరణంలో తేలుచున్న సజల ఆవిర్ల యొక్క ఉత్తమమైన సమృద్ధి ద్వారా,"[6] లేదా అది "సహజసిద్ధమైన వివరణ లేని . . . దివ్యమైన చీకటిగా ఉండవచ్చు."[7]

మునుపటి మిడతల తెగులు కూడా చీకటిని ఉత్పత్తి చేసింది (10:15). ఈ రెండు తెగుళ్లు ఐగుప్తు దేవతలకు ముఖ్యంగా దేవతయైన Re (Ra)కు అమర్యాదకరంగా ఉంది. ఐగుప్తీయులు చీకటిలో నుండగా ఇశ్రాయేలీయులు వెలుగును కలుగియున్నారను సత్యము దేవుని యొక్క అత్యున్నత శక్తిను ప్రదర్శిస్తుంది. బైబిల్ అంతాకూడా, చీకటి దేవుని తీర్పుకు సాదృశ్యం (యెష. 8:22; యోవేలు 2:1, 2; జెఫన్యా 1:15; ఆమోసు 5:20; మత్తయి 8:12; 2 పేతురు 2:17; యూదా 13).

**వచనము 24.** మోషే ఫరో ముందు నిలబడి దానిని ప్రకటించకపోయినా, ఈ తెగులు దేవుని నుండి వచ్చిందని ఫరోకు తెలుసు. అందుచేత, ఆయన మోషే కొరకు పంపి, **బిడ్డలతో** సహా ప్రజలను **వెళ్లవచ్చు**గాని **మందలు మరియు పశువులు మాత్రమే** ఇక్కడ ఉండాలని చెప్పాడు. ఇశ్రాయేలీయులు తమ సంపదను విడిచి వెళితే తప్పక తిరిగి వస్తారని రాజు అలోచించి యుండవచ్చు. ఫరో మోషేను రాజీపడుటకు చేసిన మూడో ప్రయత్నం ఇది (8:25-29; 10:8-11 చూడండి).

**వచనములు 25, 26. మోషే** మొండివాడు; ఇశ్రాయేలీయులందరితో పాటు తమ మందలను మరియు పశువులను తమతో కూడా తీసుకువెళ్లాలని చెప్పాడు. **డెక్కయైనను విడువబడకూడాదు** అని ఆయన చెప్పాడు. వారు అరణ్యములోకి వెళ్లేవరకు యెహోవా **బలిగా** దేనిని కోరుకొంటాడో వారికి తెలియదని ఆయన ఫరోతో చెప్పెను. అందుచేత వారితో కూడా **పశువులన్నీ** అవసరం.

**వచనములు 27-29.** మరలా, **యెహోవా ఫరో హృదయమును కఠినపరచెను**, మరియు ఇశ్రాయేలీయులను ఆయన వెళ్లనియ్యలేదు. కోపంగా, తన సముఖమును విడువమని ఫరో మోషేను ఆజ్ఞాపిస్తూ, ఒకవేళ మోషే అతనిని మరలా చూస్తే చంపేస్తానని చెప్పాడు. నేనికను నీ [ఫరో] **ముఖము చూడనని** సమాధానమిచ్చెను.

12:31, 32లో మరలా మోషే ఫరో ముఖమును చూచాడని స్పష్టంగా చెప్పబడినప్పుడు, మోషే ప్రకటన సత్యముగా ఎలా ఉంటుంది? ఒక అవకాశం ఏంటంటే, ఫరో యొక్క పదాలు తనను రెచ్చగొట్టడం ద్వారా ఎత్తులో మాట్లాడిన మాటలు అని

మరియు తదుపరి, మంచి కారణముచే, ఆయన తన మనస్సును మార్చుకొనెను. అందుచేత, మోషే కూడా తన మనస్సును మార్చుకొనెను. రెండు వాక్యభాగాలను అర్థం చేసుకొనే మరొక మార్గం ఏంటంటే, ఇద్దరు కూడా కోపంగా మాట్లాడారు. R. Alan Cole ఈ విధంగా చెప్పాడు, "కోపంతో మాట్లాడిన పదాల వలన మోషేను గాని ఫరోను గాని పట్టుకోవడం అన్యాయం."[8] మూడవదిగా, తక్కువ అవకాశం ఉన్న వివరణ ఏంటంటే, 12:31, 32 సందర్భంలో, ఫరోతో మోషే వ్యక్తిగతంగా గొడవపడలేదు, గాని ఆయనకు సందేశం మాత్రం పంపెను.[9]

## అన్వయము

### మన పిల్లలకు చెప్పడం (10:2)

ఇశ్రాయేలు మతం ఒక గొప్ప మేరకు, గృహ ఆధారితంగా ఉంది. వారి పిల్లలు విశ్వాసంలో "గృహ విద్యాభ్యాసమును" చేసారు. పస్కా పండుగ నాడు మరియు ఇతర సమయములలో వారి పిల్లల ముందు వారి విమోచనను గూర్చి చెప్పాలి (ద్వితీ. 6:6, 7 చూడండి). మనం కూడా మన విమోచనను మన పిల్లల ముందు తెలియజేయాలా? దేవుడు చేసిన కార్యాలను మనం ఎంత తరచుగా మన ఇంట్లో పిల్లలకు తెలియజేస్తాము?

### "ఎవరు వెళ్తున్నారు?" (10:9-11)

"ఎవరు వెళ్తునారు?" అని ఫరో అడిగిన ప్రశ్నకు మోషే సమాధానం "అందరు!" (10:9-11). మనము, కూడా "వాగ్దాన దేశ ప్రయాణానికి సిద్ధమైయున్నాము." మనతో ఎవరిని మనం తీసుకువెళ్లాలి? ప్రతిఒక్కరిని! అన్ని రకముల ప్రజలను సంఘములోకి తెచ్చి మరియు సంతోషముగా ఉండి మరియు సంఘములో నిమగ్నమై యుండుమని వారిని హెచ్చరించుటకు మనం హృదయపూర్వక ప్రయత్నాలు చేయాలి. సీయోను మార్గంలో మనతో కూడా ఉండుటకు యువకులను (మన పిల్లలను, మన కుమారులను మరియు కుమార్తెలను), వృద్ధులను (మనకంటే పైన ఉన్నవారు), పురుషులను, స్త్రీలను, లేదా ఎవరినైనా మనం విడిచిపెట్టకూడదు. "ఏ బిడ్డ విడువబడలేదు" అనేది ప్రభుత్వ విద్యకు సంబంధించి ఉపయోగించే ఒక నినాదం. "ఏ ఆత్మ విడువబడలేదు" అనేది సంఘమునకు మంచి నినాదం.

### "ఒక్క డెక్కయైనను విడువబడలేదు" (10:26)

క్రీస్తు వాదనలను తిరస్కరించడానికి సాతాను మనలను పురిగొల్పకపోతే, దేవునితో రాజీపడడానికి వాడు మనలను శోధిస్తాడు. తెగుళ్ల కథనములను మూడు లేదా నాలుగు మార్లు, దేవుడు ఆజ్ఞాపించినదానితో మోషేను రాజీపడేట్లు చేయడానికి ఫరో ప్రయత్నాలను చేసాడు. వారు దూరముగా వెళ్లకుండా, వారి కుటుంబాలను లేదా వారి సంపదను విడచిన యెడల ఇశ్రాయేలీయులను వెళ్లనిచ్చెదనని ఆయన చెప్పాడు.

*"వెళ్లు, కానీ దూరముగా కాదు."* ఈగల గుంపుల తెగులు వచ్చిన పిమ్మట, "మీరు వెళ్లి ఈ దేశములో మీ దేవునికి బలి అర్పించుడని" ఫరో చెప్పెను (8:25). ఇశ్రాయేలీయులు మూడు దినముల ప్రయాణమంత దూరము అరణ్యములోకి పోవలెనని మోషే చెప్పెను (8:27). "పోనిచ్చెదను గాని దూరము పోవద్దు" అని ఫరో సమాధానమిచ్చెను (8:28). అయితే, ఫరో తన హృదయమును కఠినపరచుకొనెను (8:32). అదే విధంగా, సాతాను ఈ రోజు చెప్తున్నాడు, "సంఘములో సభ్యులు కండి కాని లోకమునుండి దూరము పోకుడి; సంఘంలో మరీ నిమగ్నమైపోవద్దు."

*"వెళ్లు, కాని మీ పిల్లలను విడిచిపెట్టు."* వడగండ్లవాన తరువాత, ప్రజలు వెళ్లుటకు ఫరో అంగీకరించెను (9:27, 28) కానీ అతని హృదయమును కఠినపరచుకొనెను (9:34, 35). తరువాత తెగులుకు ముందు, ప్రజలను వెళ్లనిచ్చుటకు ఆయన ఒప్పుకొనెను గాని ఎవరెవరు వెళ్లుదురని అడిగెను. యెహోవాకు పండుగ ఆచరించుటకు మా పిన్నపెద్దలతో, మా కుమారులతో మా కుమార్తెలతో, మా మందలతో, "మా పశువులతో సహా మేము వెళ్లుదుమని" మోషే సమాధానమిచ్చెను (10:9). తల్లిదండ్రులతో పిల్లలు కూడా వెళ్లుటకు నేను అనుమతించనని చెప్పి ఫరో వారిని వెళ్లనిచ్చుటకు తిరస్కరించెను (10:10). "ఒకవేళ నీవు క్రైస్తవునిగా ఉండాలంటే, ముందుకు కొనసాగు, కానీ నీ బిడ్డలను విడిచిపెట్టు అని సాతాను ఇంకను చెప్తున్నాడు. వారిని క్రీస్తు అనుచరులుగా ప్రేరేపించుట అది మీ పని కాదు."

*"వెళ్లు, కానీ నీ సంపదను మాత్రం విడిచిపెట్టు."* తరువాత చీకటి తెగులు వచ్చింది. "మీరు వెళ్లి యెహోవాను సేవించుడి, మీ మందలు మీ పశువులు మాత్రం ఇక్కడ ఉండాలి. మీ బిడ్డలు మీతో వెళ్లవచ్చు" అని ఫరో సమాధానమిచ్చాడు (10:24). బలియర్పించుటకు ఇశ్రాయేలీయులకు పశువులు అవసరం (10:25) మరియు "మా పశువులు మాతోకూడా రావాలి; *ఒక డెక్కయైనను విడువబడదు*, మా దేవుడైన యెహోవాను సేవించుటకు వాటిలో నుండి తీసుకొనవలెనని మరియు మేము అక్కడకు వెళ్లేవరకు, మేము దేనితో యెహోవాను సేవించాలో మాకు తెలియదని" మోషే సమాధానమిచ్చెను (10:26; ఒక్కాణం జతచేయబడింది). అయితే యెహోవా ఫరో హృదయమును మరలా కఠినపరచెను (10:27). ఒకవేళ సాతాను నిన్ను దేవునికి దూరముగా ఉంచకపోతే, నీ సంపదను దేవుని కొరకు ఉపయోగించకుండ నీ మనస్సును మారుస్తుంది.

రాజీపడే సాతాను శోధనలన్నిటికీ సరియైన సమాధానం "ఒక్క డెక్కయైనను విడిచిపెట్టకూడాదు." రాజీపడేదేలేదు! గొప్ప క్రీడాకారులు ఎలా విడిచిపెట్టరో మరియు గొప్ప సైనికులు లొంగరో, గొప్ప క్రైస్తవులు శత్రువుతో రాజీపడడానికి లేదా బేరమాడడానికి ఇష్టపడరు.

*ముగింపు.* మనం ఒకవేళ విడువకపోతే, చివరకు మనకు జయం వస్తుంది. చివరగా, జ్యేష్ఠకుమారుల మరణం తరువాత, ఫరో లొంగాడు: "మీరును ఇశ్రాయేలీయులును లేచి నా ప్రజల మధ్యనుండి బయలు వెళ్లుడి, మీరు చెప్పినట్లు పోయి యెహోవాను సేవించుడి. మీరు చెప్పినట్లు మీ మందలను మీ పశువులను తీసికొని పోవుడి" (12:31, 32). మనము రాజీపడకుండ, పట్టుదలతో ఉంటే, సాతానుపై

జయం పొందవచ్చు.[10]

---

సూచనలు

[1]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *The Brown-Driver-Briggs Hebrew and English Lexicon* (Boston: Houghton, Mifflin and Co., 1906; reprint, Peabody, Mass.: Hendrickson Publishers, 1997), 744. [2]John I. Durham, *Exodus*, Word Biblical Commentary, vol. 3 (Waco, Tex.: Word Books, 1987), 136. [3]H. L. Ellison, *Exodus*, The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1982), 57. [4]J. Philip Hyatt, *Exodus*, The New Century Bible Commentary (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1971), 124. [5]James Burton Coffman, *Commentary on Exodus, The Second Book of Moses* (Abilene, Tex.: ACU Press, 1985), 127-28. [6]Adam Clarke, *The Holy Bible with a Commentary and Critical Notes,* vol. 1, *Genesis-Deuteronomy* (Cincinnati: Hitchcock & Walden, n.d.), 341. [7]Ronald E. Clements, *Exodus*, The *C*ambridge Bible Commentary (Cambridge: University Press, 1972), 63. [8]R. Alan Cole, *Exodus: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1973), 101. [9]Ibid. [10]ఈ సందేశ ఆలోచన 1970లో Brisbane, Australiaలో, మిషనరీగా పనిచేసిన Claude Guild నుండి తీసుకొనబడింది.